విశాఖపట్టణం
శనివారం 15 ఆగస్టు 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com    సంపుటి: 9    సంచిక:203    వెల: రూ.5/-    పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## వికసిత్ భారత్ లక్ష్యంగా
# పని చేయాలి

### ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి
### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)



దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. 'వికసిత్ ..మిగతా 2లో

# తాగునీటికే తొలి ప్రాధాన్యం

### లోటు వర్షపాతంపై కార్యాచరణ
### 89.9 శాతం పోలవరం పనులు పూర్తి
### రెండు కాలువలకు మంచి పేర్లు సూచించండి
### సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు
### నీటి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష





(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని దిశానిర్దేశం చేశారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి సహా వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల తదితర అంశాలపై చర్చించారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతం, భూగర్భ జలాలు, తాగు నీటి సరఫరా, నిర్వహణా ప్రణాళిక, జలధార-జలహారతి కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో అధికారులతో పలు అంశాల గురించి చంద్రబాబు చర్చించారు. పోలవరం ప్రాజెక్టులో గురువారం వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తైనట్టు అధికారులు తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నట్టు జలవనరుల శాఖ సీఎంకు వెల్లడించింది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1,గ్యాప్-2లో పనులు శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్లు సహా పలు ..మిగతా 2లో



## మాట్లాడేటప్పుడు
# జాగ్రత్త..!

### పరిధి దాటొద్దు.. వ్యక్తిగత దూషణలు వద్దు
### సోషల్ మీడియాలో సంయమనం పాటించాలి
### నిబంధనలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండాలి
### జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు
### పార్టీ శ్రేణులకు మార్గదర్శకాలు

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియా వేదికలపై మాట్లాడేటప్పుడు జనసేన నాయకులు, కార్యకర్తలు తమ భాష విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం ..మిగతా 2లో

# జనగణనలో కులగణన



### దేశ చరిత్రలో తొలిసారిగా లెక్కింపు
### రెండో దశలో 40 ప్రశ్నలు ఖరారు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జనగణన 2027' ప్రక్రియలో అత్యంత కీలకమైన అడుగు పడింది. జనాభా సేకరణ (పాపులేషన్ ఎన్యుమరేషన్) రెండో దశలో భాగంగా ప్రజలను అడగబోయే 40 ప్రశ్నల పూర్తి జాబితాను కేంద్ర ప్రభుత్వం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది. ఈసారి జనాభా లెక్కల్లో భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సమగ్ర కుల గణన చేపడుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ ఈ మేరకు ఆదేశాలు ..మిగతా 2లో



## అబుదాబి నుంచి
# తొలి విమానం

### అల్లూరి ఎయిర్ పోర్టుకు ఆగమనం
### 17 అర్ధరాత్రి నుంచి 31 సర్వీసులు

(భోగాపురం - జయజయహే)

భోగాపురంలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలపై విమానయాన సంస్థలు ఒక్కొక్కటిగా తమ షెడ్యూళ్లను విడుదల చేస్తున్నాయి. ఈ నెల 16 అర్ధరాత్రి నుంచి విశాఖ ఎయిర్‌పోర్ట్ సేవలు రద్దు కానుండగా అక్కడి నుంచి సేవలందించే విమానాలన్నీ భోగాపురం నుంచి వెళ్లనున్నాయి. ఇండిగో సంస్థ తొలుత తమ సర్వీసులను ప్రారంభించనుంది. ఈ నెల 17న హైదరాబాద్, దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, తిరుపతికి రానూపోనూ ..మిగతా 2లో

## మాజీ మంత్రి
# సీదిరికి బెయిల్

### 23 రోజులుగా రిమాండ్ ఖైదీగా జైల్లో

(శ్రీకాకుళం - జయజయహే)

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్ సీదిరి అప్పలరాజుకు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. కాశీబుగ్గలో నమోదైన హిట్ అండ్ రన్ కేసుకు సంబంధించి సోంపేట కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత 23 రోజులుగా శ్రీకాకుళం (అంపోలు) జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన, కోర్టు తీర్పుతో త్వరలోనే జైలు నుంచి విడుదల కానున్నారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక గొర్రెల కాపరి (దానయ్య) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మాజీ మంత్రి కుమారుడి ప్రమేయం ఉందనే కోణంలో విచారణ జరిపిన పోలీసులు, ..మిగతా 2లో



## ల్యాండ్ పూలింగ్
# పిటీషన్ కొట్టివేత

### సుప్రీంలో చంద్రబాబు, నారాయణకు ఊరట
### హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోలేం.. సీజేఐ ధర్మాసనం స్పష్టీకరణ




(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రాజధాని అమరావతి ల్యాండ్ పూలింగ్ పథకంలో అక్రమాలు జరిగాయంటూ నమోదు చేసిన కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలకు దేశ అత్యున్నత నాయస్థానం సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ వ్యవహారంలో వారిపై నమోదైన కేసును కొట్టివేస్తూ గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో ..మిగతా 2లో



# బీసీలకు బొనంజా..!

### 34 శాతం రిజర్వేషన్లకు కసరత్తు
### స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత
### ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదిక

2

# చెరకు రైతులకు ఉరి.. కూటమి బినామీలకు సిరి

**- షుగర్ ఫ్యాక్టరీల ఆస్తులను కొల్లగొట్టే కుట్ర**

**- సెప్టెంబర్ 20లోగా రైతులు, కార్మికుల బకాయిలు చెల్లించకపోతే భారీ ఉద్యమం**

**- మాజీ మంత్రులు బూడి, గుడివాడ హెచ్చరిక**



**విశాఖపట్నం, ఆగష్టు 14, జయ జయహే :**

రాష్ట్రంలో దశాబ్దాల చరిత్ర కలిగిన కోఆపరేటివ్ చక్కెర కర్మాగారాలను నిర్వీర్యం చేసి, వాటి ఆస్తులను కొల్లగొట్టేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు తెరతీసిందని వైఎస్సార్సీపీ నేతలు మండిపడ్డారు. సహకార నిబంధనలకు విరుద్ధంగా ఏటికొప్పాక, తాండవ, తుమ్మపాల తదితర ఫ్యాక్టరీలను లిక్విడేషన్ చేసి భూములను ఏపీఐఐసీకి కట్టబెట్టేందుకు జరుగుతున్న యత్నాలను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అన్నంరెడ్డి అదీప్‌రాజు, కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు తదితరులు మీడియాతో మాట్లాడారు. వేలాది రైతులు షేర్ హోల్డర్లుగా ఉన్న ఫ్యాక్టరీల భవిష్యత్తుపై వారితో కనీసం జనరల్ బాడీ మీటింగ్ కూడా నిర్వహించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు. అప్పులు తీర్చే నెపంతో ఆస్తులను విక్రయించి, తమ అనుయాయులకు ఈ భూములను కారుచౌకగా కట్టబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పావులు కదుపుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను అమలు చేసేందుకే నామమాత్రంగా నలుగురు మంత్రులతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటు చేశారని విమర్శించారు. రైతులకు సంబంధించిన భూములను లాక్కోవాలని చూస్తే వైఎస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని, వారికి అండగా న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల కోసం ప్రతి ఏటా నిధులు కేటాయించి, సుమారు రూ.90 కోట్లు ఇచ్చి సహకార ఫ్యాక్టరీలను ఆదుకున్నారని గుర్తు చేశారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న 24 వేల మంది రైతులకు, కార్మికులకు సంబంధించిన రూ.35 కోట్ల బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం హామీగా ఉన్న రుణాలను రైతులపై మోపకుండా, వాటిని ప్రభుత్వమే గ్రాంట్‌గా భరించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి సర్కార్ పై ఉందన్నారు. రైతుల షేర్ క్యాపిటల్, ఫ్యాక్టరీ లాభాలతో ఏర్పడిన పదుల ఎకరాల ఆస్తులపై పెత్తనం చెలాయించే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని వారు సూటిగా ప్రశ్నించారు. రైతులను సంప్రదించకుండా ఏపీఐఐసీకి ఆస్తుల బదలాయింపు పేరుతో తీసుకొచ్చిన జీవోలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని తేల్చి చెప్పారు. సెప్టెంబర్ 20వ తేదీలోగా రైతుల బకాయిలు చెల్లించి, జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ఫ్యాక్టరీల భవిష్యత్తుపై ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి. అలా జరగని పక్షంలో, సెప్టెంబర్ 20 తర్వాత వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున జనరల్ బాడీ నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ఏటికొప్పాక, తుమ్మపాల, తాండవ చక్కెర కర్మాగారాలను లిక్విడేషన్ చేసే దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటోంది. ఆ ప్రక్రియలో భాగంగా ఫ్యాక్టరీల భూములను ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వానికి కావాల్సిన వ్యక్తులు, అనుయాయులకు కట్టబెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. నలుగురు మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ నామమాత్రపు కమిటీగా ఉంది; ముఖ్యమంత్రి ముందే నిర్ణయం తీసుకుని ఉంటే ఈ కమిటీకి అర్థం ఏమిటి? ఫ్యాక్టరీలను లిక్విడేషన్ చేయడానికి ముందు రైతులు, షేర్‌హోల్డర్లతో జనరల్ బాడీ నిర్వహించి వాస్తవ పరిస్థితిని వివరించాలి. గోవాడ షుగర్ ఫ్యాక్టరీపై సుమారు 24 వేల మంది రైతులు ఆధారపడి ఉన్నారు, వారి బకాయిలు, కార్మికుల జీతాలు కలిపి సుమారు రూ.35 కోట్లు రెండేళ్లుగా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. కనీసం రైతులకు బ్యాంకు వడ్డీ అయినా చెల్లిస్తారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. రైతులు షేర్ హోల్డర్లుగా ఉన్నందున వారి షేర్ విలువకు కూడా ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్ గణేశ్, చింతలపూడి వెంకట్రామయ్య, పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, అనకాపల్లి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త మలసాల భరత్, నియోజకవర్గ పరిశీలకులు గండి రవి, వీసం రామకృష్ణ, సత్యారావు తదితరులు.




## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మునగపాక, ఆగస్టు 14, జయ జయహే:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మరియు జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు సూచనలతో మరియు బిజెపి మండల అధ్యక్షుడు మళ్ళ కాళీశ్వరరావు ఆధ్వర్యంలో మునగపాక పురవీధుల్లో 200 మీటర్ల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా ర్యాలీను శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మునగపాక మెయిన్ రోడ్డు నేషనల్ డిగ్రీ కాలేజీ నుంచి నంది గుడి గుండా పురవీధుల్లో మరియు నేషనల్ కాలేజీ వరకు హార్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అందరూ పాల్గొని దేశభక్తికి చాటి చెప్పాలని మన జెండాని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ ఏవి చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి ఇబ్రహీం భాష , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ భాస్కరరావు, టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, జనసేన నాయకులు గణేష్, బిజెపి సీనియర్ నాయకులు బద్దం సూర్యనారాయణ, రామ జోగి నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మల్లయ్య నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి మోల్లేటి విశ్వనాథం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాండ్రేగుల గణేష్, సూరిశెట్టి రామకృష్ణ, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కన్న అప్పారావు, మండల సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ, నేషనల్ జూనియర్ కాలేజ్ మరియు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్స్ మహేష్ మాస్టారు మరియు ఈశ్వర్ రావు మాస్టారు మరియు కాలేజీ స్టూడెంట్స్, కూటమి నాయకులు యువత పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ నిర్వహించిన గంటా

**విశాఖపట్నం, ఆగస్టు 14: (జయ జయహే)**

తీర ప్రాంతాలైన తిమ్మాపురం, మంగమారి పేట, చేపలుప్పాడ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జీవీఎంసీ 4 వ వార్డు నుంచి అర్జీలిచ్చిన వారితో మాట్లాడుతూ ఈ సమస్యకు తొందర్లోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మాన్సాస్ ట్రస్టుతో దశాబ్దాలుగా నెలకొన్న భూ సమస్య పరిష్కరించాలని బోని గ్రామానికి చెందిన సూరాల సత్య వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. దేవస్థానం విపరీతంగా పెంచిన షాపుల అద్దెలు తగ్గించేలా చూడాలని సింహాచలం ప్రాంతానికి చెందిన వ్యాపారులు కోరారు. అలాగే నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రంథాలయం అందుబాటులోకి తెస్తే సౌకర్యంగా ఉంటుందని విజినిగిరిపాలెం ప్రాంత వాసులు చెప్పారు. 6 వ వార్డులో మాజీ పోలీస్ కానిస్టేబుల్ తో కలిసి కొందరు అనధికారికంగా ఇళ్లు నిర్మిస్తున్నారని, నిజమైన ఇళ్ల పట్టాలున్న తమపై దౌర్జన్యం చేస్తున్నారని వికలాంగుల కాలనీకి చెందిన కొందరు దివ్యాంగులు ఫిర్యాదు చేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కేజీహెచ్ కు చెందిన నర్సులు కోరారు. మధురవాడ జోన్ లో తాగునీరు సరఫరా క్రమబద్ధీకరించాలని, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వివిధ సమస్యపై పలువురు వినతి పత్రాలు అందించారు.



## కూటమి హయాంలో క్రీడలకు జవసత్వాలు: గంటా

**కొమ్మాది, ఆగస్టు 14: (జయ జయహే)**

క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రత్యేక క్రీడా పాలసీ తెచ్చిన సీఎం చంద్రబాబు క్రీడలకు జవసత్వాలు కల్పించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతి చాంపియన్ షిప్ -2026 జిల్లా స్థాయి పోటీలను కొమ్మాది స్టేడియంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలకు విశేష ప్రాధాన్యం ఇస్తూ ఉద్యోగాల్లో కోటా అమల్లోకి తెచ్చామని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, నగదు, అకాడమీ ఏర్పాటుకు స్థలమిచ్చి ప్రోత్సహిస్తున్నామని వివరించారు. అందులో భాగంగానే బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు ఆరిలోవలో స్పోర్ట్స్ అకాడమీకి భూమిచ్చామని తెలిపారు. అమరావతి చాంపియన్ షిప్ కోసం 12 క్రీడల్లో జిల్లా నుంచి 1,200 మందిని ఎంపిక చేశామని, రాష్ట్ర స్థాయి విజేతలకు ప్రభుత్వం రూ.కోటి ప్రైజ్ మనీ ప్రకటించిందన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటముల సహజమని, పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలేనని పేర్కొన్నారు. చిన్న విషయాలకే నేటితరం కృంగిపోతోందని, నిత్య జీవితంలో సమస్యలను క్రీడాకారులు సమర్థంగా ఎదుర్కొంటారన్నారు. అంతకుముందు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జూన్ గాలియట్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, అర్జున్ అవార్డు గ్రహీత జయరాం, జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కాలి

**- డొక్కా మాణిక్య వరప్రసాద్**

**గుంటూరు (జయ జయహే)**

మహాత్మా గాంధీజీ 1915లో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించి రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, ముస్లింలు పేదలందరినీ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం వలనే భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందినన్నారు. కనుకనే స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని 147 కోట్ల మందికి అందాలని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ కోరారు. ఈనెల 14వ తేదీన గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో, జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో 80 ఏళ్ల స్వాతంత్ర్యం - ఒక పరిశీలన అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ 1857 లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం మెజారిటీ ప్రజల భాగస్వామ్యం లేకపోవడం వలన విఫలమైందని గమనించిన మహాత్మా గాంధీజీ దేశంలోని అన్ని వర్గాల, మతాల, కులాల ప్రజలను కలుపుకొని స్వాతంత్ర్య సాధనే ధ్యేయంగా కృషి చేశారన్నారు. నేటి పాలకులు దేశ ప్రజలలో ద్వేష భావన పెంపొందిస్తున్నారని, రాజ్యాంగ విలువలకు అపచారం జరుగుతుందన్నారు. అందరి త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ దక్కాలని కోరారు. రాజకీయ స్వాతంత్ర్య తోపాటు ఆర్థిక, సామాజిక, న్యాయాలు ప్రజలందరికీ అందాలన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ గత 79 సంవత్సరాలల్లో రాజకీయ వ్యవస్థ సుస్థిర పడిందని తెలుపుతూ ఆర్థిక, అసమానతలు పెరిగినాయని, కొన్ని కార్పొరేట్ శక్తుల వద్ద సంపద కేంద్రీకృతమైందన్నారు. మానవాభివృద్ధిలో ఇండియా ప్రపంచంలో 136వ స్థానంలో ఉందని, వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభానికి గురి అవుతుందని, సామాజిక న్యాయంతో పాటు సమ్మిళత అభివృద్ధికి కృషి జరగాలన్నారు. గత 15 సంవత్సరాలల్లో దేశంలో 5 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరోవైపు అదానీ , అంబానీ ల ఆస్తులు వందల రెట్లు పెరిగినాయన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ హరిత విప్లవం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిలో సమృద్ధిని సాధించినప్పటికీ వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత కొనసాగుతుందన్నారు. ప్రపంచంలో పరిశుభ్రమైన నీటి లభ్యత సూచికలో 120వ స్థానంలో, పరిశుభ్రమైన గాలి సూచికలో 179 వ స్థానంలో, ఆకలి సూచికలో 106వ స్థానంలో భారతదేశం కొనసాగుతుందని తెలిపారు. భారతదేశ జనాభాలో 50 శాతానికి ఉపాధిని అందిస్తున్న వ్యవసాయ రంగం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 16 శాతం వాటా మాత్రమే పొందుతుందని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్యులు, బీపీ మండల్ ట్రస్ట్ అధ్యక్షులు డా ॥ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు బాపూజీ, పి.వి. రమణ, బాబురావు, ఆంజనేయులు ఆలపించిన స్వాతంత్ర్య ఉద్యమ గీతాలు సభికులను ఆలోచింప చేసాయి. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ అధ్యక్షులు చిస్టీ, గిరిజన నేత చంద్రా నాయక్, మానవత పూర్వ కోశాధికారి టి.వి. సాయిరాం, ప్రముఖ సైకాలజిస్ట్ అడపా వేణుగోపాల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.





## ఆర్ట్స్ కాలేజీలో స్వాతంత్ర్య వేడుకల రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 14:**

జిల్లా ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో శుక్రవారం జరగనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన పెరేడ్ రిహార్సల్స్, భద్రతా ఏర్పాట్లను తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పరిశీలించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పరిశీలన వాహనంలో పెరేడ్‌ను తిలకించారు. పెరేడ్‌ను మరింత ఉత్సాహంగా నిర్వహించాలని సూచించిన ఎస్పీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరిని డిఎఫ్ఎమ్డి ద్వారా తనిఖీ చేయడంతో పాటు పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పారా సైక్లింగ్ విజేత అర్షద్‌కు మైనారిటీ మంత్రి ఫరూక్ అభినందన

**అమరావతి, ఆగస్టు14 (జయ జయహే)**

డెన్మార్క్ లో జరిగిన గ్రాండ్ పిక్స్ పారా క్రీడా పోటీల్లో భారత్ తరపున పాల్గొని సత్తా చాటిన క్రీడాకారుడు షేక్ అర్షద్(నంద్యాల)ను మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందించారు. పారా క్రీడా వేదికలో సైక్లింగ్ విభాగంలో రెండు బంగారు, మూడు వెండి, ఒక కాంస్యం తో మొత్తం 6 పతకాలు సాధించడం రాష్ట్రానికి గర్వించదగ్గ విషయమని శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో వివిధ పారా క్రీడా పోటీలు, పారా ఒలంపిక్స్ పోటీలలో నంద్యాల కు చెందిన షేక్ అర్షద్ పాల్గొని పతకాలు సాధిస్తూ సత్తా చాటుతున్నారు. 2024 లో ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో జరిగిన పారాలింపిక్ గేమ్స్ లో భారత్ తరపున పాల్గొన్న ప్రథమ పారా సైక్లిస్ట్ గా అర్షద్ అందరికీ సుపరిచితుడే. ఈ నేపథ్యంలోనే గత ఏడాది ఏపీ ప్రభుత్వం నిర్వహించిన మైనారిటీల సంక్షేమ దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా షేక్ అర్షద్ ను మౌలానా ఆజాద్ మెమోరియల్ బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డు తో సన్మానించడం, మరియు ఆ సందర్భంలో గ్రూప్ -2 ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ఇటీవల డెన్మార్క్ లో జరిగిన పోటీల్లో 6 పతకాలు సాధించి తన క్రీడా ప్రతిభాపాటవాలతో అర్షద్ మరోసారి సత్తా చాటడం నంద్యాల ఖ్యాతి మరియు మన రాష్ట్ర ఖ్యాతి మరోసారి మార్మోగిందని మంత్రి అభినందించారు. కాగా ఆగస్టు 15 స్వాతంత్రం దినోత్సవం రోజున లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ నిర్వహించే అట్ హోమ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితునిగా షేక్ అర్షద్ కు ఆహ్వానం అందింది.



## ఘనంగా సాగిన 'హర్ ఘర్ తిరంగా' భారీ బైక్ ర్యాలీ

**కాకినాడ జయ జయహే**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, పీఎం నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 'హర్ ఘర్ తిరంగా' భారీ బైక్ ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్పవరం జంక్షన్ నుండి జగన్నాథపురం వంతెన వరకు సాగిన ఈ ర్యాలీలో ఒకే బైక్ పై ప్రజా ప్రతినిధుల ఐక్యత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ బైక్ నడుపుతుండగా ఎమ్మెల్యే పంతం నానాజీ చేతిలో గర్వంగా మువ్వన్నెల జెండాను పట్టుకుని శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. వందేమాతరం, భారత్ మాతాకి జై అని నినాదాలు ఇస్తూ శ్రేణులను ఉత్సాహపరుస్తూ సాగిన వీరి ప్రయాణం ప్రజల హృదయాలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్రంలోని బీజేపీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలు సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా శరవేగంగా ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు.




# పోస్కో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలి

(హెచ్.ప్రతాప్)

**పోక్సో ఉన్నా బాలలపై లైంగిక హింస ఎందుకు ఆగడం లేదు?**

**బాలలపై లైంగిక నేరాలను ప్రత్యేకంగా నిరోధించేందుకు భారతదేశం ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోక్సో) చట్టం--2012ను తీసుకొచ్చింది. 18 సంవత్సరాల లోపు ప్రతి బాలుడిని, బాలికను లైంగిక దాడి, లైంగిక వేధింపులు, అశ్లీల ప్రయోజనాలకు ఉపయోగించడం వంటి నేరాల నుంచి రక్షించడం ఈ చట్టం లక్ష్యం. బాలల వాంగ్మూలం, వైద్య పరీక్ష, దర్యాప్తు, విచారణలో బాలస్నేహపూర్వక విధానాలు, ప్రత్యేక న్యాయస్థానాలు, బాధితుల గోప్యత, సంరక్షణకు చట్టం ప్రాధాన్యం ఇచ్చింది.**

తాజా జాతీయ నేర గణాంకాల బ్యూరో గణాంకాల ప్రకారం 2024లో దేశవ్యాప్తంగా 1,87,702 బాలలపై నేరాలు నమోదయ్యాయి. 2023తో పోలిస్తే ఇది 5.9 శాతం పెరుగుదల. వీటిలో 69,191 కేసులు పోక్సో చట్టం కింద నమోదయ్యాయి; 70,132 మంది బాలలు బాధితులుగా నమోదయ్యారు. అయితే ఈ సంఖ్యలను చట్టం విఫలమైందనే నిర్ధారణకు మాత్రమే ఉపయోగించకూడదు. నమోదైన కేసులు వాస్తవ నేరాలతో పాటు ఫిర్యాదుల పెరుగుదల, మెరుగైన రిపోర్టింగ్ వంటి అంశాలను కూడా ప్రతిబింబిస్తాయి.

ఇక నిందితులు పిల్లలకు తెలియని వ్యక్తులే అన్న అపోహను గణాంకాలు తొలగిస్తున్నాయి. పోక్సోలోని తీవ్రమైన సెక్షన్లు 4, 6 కింద నమోదైన కేసుల్లో 96.6 శాతం సందర్భాల్లో నిందితుడు బాధిత బాలుడికి తెలిసిన వ్యక్తే. బంధువులు, కుటుంబ స్నేహితులు, పొరుగువారు, పరిచయస్తులు, ఆన్‌లైన్ పరిచయాలు వంటి వర్గాలు ఇందులో ఉన్నాయి.

ఇటీవలి ఘటనలు కూడా విభిన్న ప్రమాదాలను చూపిస్తున్నాయి. గోవాలో ఆగస్టు 7న పిల్లలకు సంబంధించిన అశ్లీల కంటెంట్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రసారం చేసినట్లు ఆరోపణలపై ఒక వినియోగదారుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలికా విద్యార్థినులను అనుచితంగా తాకి లైంగికంగా వేధించాడనే ఆరోపణలపై జూలై 24న జాతీయ మానవ హక్కుల కమిషన్ స్వయంచాలకంగా స్పందించింది. భోపాల్ జువెనైల్ హోంలో ఇద్దరు బాలలను తోటి బాలనివాసితులు శారీరకంగా, లైంగికంగా వేధించారనే నివేదికపై జూలై 16న కమిషన్ స్పందించింది. ఈ రెండు ఘటనల్లోనూ కమిషన్ అధికారుల నుంచి నివేదికలు కోరింది.

బాలలపై లైంగిక హింస దాగిపోవడానికి సామాజిక మచ్చ, పరువు భయం ప్రధాన అడ్డంకులు. పిల్లలు తమ మాటలను పెద్దలు నమ్మరేమోనని, నిందిస్తారేమోనని భయపడవచ్చు. నిందితుడు బంధువు లేదా విశ్వసనీయ వ్యక్తి అయితే పరిస్థితి మరింత క్లిష్టమవుతుంది. కుటుంబ పరువు కోసం ఫిర్యాదును అణచివేయడం, సంస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందనే భయంతో ఘటనను దాచడం నేరస్థుడికి మరింత అవకాశం కల్పిస్తుంది. సామాజిక మచ్చ, బాధితుడినే నిందించడం, తగిన రిపోర్టింగ్ వ్యవస్థలు లేకపోవడం లైంగిక హింసను ఖచ్చితంగా అంచనా వేయడాన్ని కూడా కష్టతరం చేస్తాయని యూనిసెఫ్ పేర్కొంటోంది.

డిజిటల్ ప్రపంచం మరో సవాలు. ఆన్‌లైన్ పరిచయాలు, గ్రూమింగ్, అశ్లీల కంటెంట్, బ్లాక్‌మెయిల్ వంటి ప్రమాదాలపై పిల్లలకు తగిన అవగాహన అవసరం. అదే సమయంలో పోలీసు దర్యాప్తు, ఫోరెన్సిక్ పరీక్షలు, ప్రత్యేక న్యాయస్థానాల సామర్థ్యం, బాధితులకు మానసిక సహాయం మరింత బలోపేతం కావాలి.

పాఠశాలల్లో వయసుకు తగిన శరీర భద్రత, సురక్షితమైన--అసురక్షితమైన స్పర్శ, సహాయం కోరే విధానంపై అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లలను నిందించకుండా వినాలి. పోలీసులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయ వ్యవస్థకు బాలస్నేహపూర్వక శిక్షణ అవసరం. పోక్సో చట్టం ఇప్పటికే తప్పనిసరి రిపోర్టింగ్‌కు నిబంధనలు కల్పించింది.

లైంగిక నేరానికి సిగ్గు బాలుడికి కాదు---నేరస్థుడికే చెందాలి. పోక్సో బలమైన చట్టమే; అసలు సవాలు దాని సమర్థవంతమైన అమలు, సామాజిక మౌనాన్ని ఛేదించడం, నేరం జరగకముందే బాలలను రక్షించడం. చట్టం, కుటుంబం, పాఠశాల, సమాజం, సాంకేతిక సంస్థలు, పోలీసు--న్యాయ వ్యవస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే బాలల భద్రత సాధ్యమవుతుంది.



# నీటి భద్రతే జాతీయ భద్రత.. పెరుగుతున్న నీటి సంక్షోభానికి శాశ్వత పరిష్కారం ఏది?

(ప్రతాప్)

**నీరు ప్రకృతి ప్రసాదమే అయినా అపరిమిత వనరు కాదు. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వ్యవసాయ విస్తరణ, భూగర్భజలాల అధిక వినియోగం, వాతావరణ మార్పులు నీటి భద్రతను కీలక జాతీయ అంశంగా మార్చుతున్నాయి. నీటి కొరత తాగునీటితో ఆగదు; ఆహార భద్రత, ఆరోగ్యం, పరిశ్రమలు, విద్యుత్తు, పర్యావరణ సమతుల్యతపై ప్రభావం చూపుతుంది. అందుకే నీటి భద్రతను జాతీయ అభివృద్ధి భద్రతలో అంతర్భాగంగా చూడాల్సిన సమయం వచ్చింది.**




భారత్‌లో సగటు వార్షిక వర్షపాతం సుమారు 4,000 బిలియన్ ఘన మీటర్లు. అయితే భౌగోళిక, కాలానుగుణ పరిమితుల కారణంగా వినియోగానికి అందుబాటులో ఉండే నీరు చాలా తక్కువ. భూగర్భజల పరిస్థితి మరింత కీలకం. 2024 అంచనాల ప్రకారం దేశంలో వార్షిక భూగర్భజల రీఛార్జి 446.90 బిలియన్ ఘన మీటర్లు కాగా, వెలికితీ-యగల వనరు 406.19 బీసీఎం. వార్షిక వెలికితీత 245.64 బీసీఎం; మొత్తం వెలికితీత స్థాయి 60.47 శాతం. వ్యవసాయమే భూగర్భజల వినియోగంలో 87 శాతంతో అతిపెద్ద వినియోగదారుగా ఉంది.

కాబట్టి మొదటి పరిష్కారం 'నీరు ఎంత ఉంది?' అనే ప్రశ్నతోపాటు 'ఎక్కడ, ఎప్పుడు, ఎవరు, ఎంత వినియోగిస్తున్నారు?' అనే ప్రశ్నలకు శాస్త్రీయ సమాధానాలు కనుగొనడం. ప్రతి గ్రామం, పట్టణం, పారిశ్రామిక ప్రాంతానికి వాటర్ బడ్జెట్ రూపొందించాలి. వర్షపాతం, భూగర్భజల మట్టాలు, వినియోగం, రీఛార్జి, నీటి నాణ్యతను డిజిటల్ పద్ధతుల్లో నిరంతరం నమోదు చేయాలి. నదీ పరీవాహక ప్రాంతాన్ని ఒక సమగ్ర యూనిట్‌గా తీసుకుని నీటి ప్రణాళిక రూపొందించాలి. జాతీయ నీటి మిషన్ కూడా నీటి వినియోగ సామర్థ్యాన్ని 20 శాతం పెంచడం, బేసిన్ స్థాయిలో సమగ్ర నిర్వహణను ప్రోత్సహించడం లక్ష్యాలుగా నిర్దేశించింది.

వర్షపు నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతి ఇంటి పైకప్పు, అపార్ట్‌మెంట్, పాఠశాల, కార్యాలయం, పరిశ్రమలో రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో చెరువులు, కుంటలు, కాలువలు, చెక్‌డ్యామ్‌లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీఛార్జ్ బావులను పునరుద్ధరించాలి. పట్టణాల్లో కాంక్రీట్ విస్తరణ వల్ల వర్షపు నీరు భూమిలోకి చొరబడకుండా నేరుగా డ్రైనేజీలోకి వెళ్లే పరిస్థితిని మార్చాలి. రోడ్ల రూపకల్పనలోనే పెర్మియబుల్ ప్రాంతాలు, రైన్ గార్డెన్లు, రీఛార్జ్ జోన్లను చేర్చాలి.

వ్యవసాయంలో 'మోర్ క్రాప్ పర్ డ్రాప్' భావనను మరింత విస్తరించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు, నేలలో తేమ సంరక్షణ, మల్చింగ్, పంటల మార్పిడి, తక్కువ నీటితో పండే పంటలు, శాస్త్రీయ సాగునీటి షెడ్యూలింగ్‌ను ప్రోత్సహించాలి. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో నీటి లభ్యతకు సరిపోయే పంటలనే ఎంచుకోవాలి. కాలువల లైనింగ్, ఆధునిక నీటి పంపిణీ, ఫీల్డ్ లెవలింగ్ ద్వారా నీటి వృథాను తగ్గించాలి.

పట్టణ నీటి నిర్వహణలో మురుగునీటి పునర్వినియోగం కీలక పరిష్కారం. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలు, నిర్మాణం, ఉద్యానవనాలు, ఫ్లషింగ్, రోడ్ల శుభ్రత వంటి తాగునీటి అవసరం లేని రంగాల్లో వినియోగించాలి. నగరాల్లో 'తాగునీరు--ఇతర అవసరాల నీరు' అనే ద్వంద్వ సరఫరా వ్యవస్థను క్రమంగా అభివృద్ధి చేయాలి. శుద్ధి చేసిన మురుగునీటిని అవసరమైన ప్రమాణాలతో భూగర్భజల రీఛార్జికి వినియోగించే అవకాశాలను కూడా శాస్త్రీయంగా పరిశీలించాలి. కేంద్ర జలశక్తి శాఖ ప్రస్తుతం శుద్ధి చేసిన నీటి పునర్వినియోగానికి నగర స్థాయి కార్యాచరణ ప్రణాళికలపై కూడా దృష్టి పెడుతోంది.

నీటి సరఫరాలో లీకేజీల నియంత్రణ కూడా అత్యంత ముఖ్యం. పైప్‌లైన్ ఆడిట్, స్మార్ట్ మీటర్లు, ప్రెజర్ మేనేజ్‌మెంట్, జోన్ ఆధారిత నీటి లెక్కలు, రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా 'నాన్-రెవెన్యూ వాటర్'ను తగ్గించాలి. పరిశ్రమల్లో నీటి ఆడిట్ తప్పనిసరి చేసి, ఒకే నీటిని పలు దశల్లో తిరిగి వినియోగించే సాంకేతికతలను ప్రోత్సహించాలి. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో అధిక నీటి వినియోగ పరిశ్రమలకు రీసైక్లింగ్, రీయూజ్ ప్రమాణాలు మరింత కఠినంగా ఉండాలి.

భూగర్భజలాల నిర్వహణకు స్థానిక సమాజాలను భాగస్వాములుగా చేయాలి. 2024లో దేశవ్యాప్తంగా భూగర్భజల వినియోగంలో 87 శాతం వ్యవసాయానిదే కావడంతో, రైతుల భాగస్వామ్యం లేకుండా రీఛార్జి లక్ష్యాలు సాధ్యం కావు. గ్రామస్థాయిలో ఆక్విఫర్ మ్యాపింగ్, నీటి బడ్జెటింగ్, పంట ప్రణాళిక, రీఛార్జి చర్యలను అనుసంధానించాలి. ఛ్ఘ్ఙ ఇప్పటికే ఆక్విఫర్ మ్యాపింగ్, భూగర్భజల పర్యవేక్షణ, రీఛార్జి వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

చెరువులు, సరస్సులు, నదులు కేవలం నీటి నిల్వలు కావు; అవి సహజ పర్యావరణ వ్యవస్థలు. వాటి ఆక్రమణలను నివారించడం, క్యాచ్‌మెంట్ ప్రాంతాలను రక్షించడం, కాలుష్య ప్రవాహాలను అడ్డుకోవడం, పట్టణ సరస్సులను పునరుద్ధరించడం అవసరం. వరదనీటిని సమ-స్యగా కాకుండా భూగర్భజల రీఛార్జి అవకాశంగా చూడాలి. వరద నిర్వహణ, నీటి నిల్వ, భూగర్భజల పునరుద్ధరణలను ఒకే ప్రణాళికలో కలపాలి.

ఇక నీటి సంరక్షణ ప్రజల దైనందిన సంస్కృతిలో భాగం కావాలి. పాఠశాలల్లో 'వాటర్ ఆడిట్', కార్యాలయాల్లో 'వాటర్ బడ్జెట్', అపార్ట్‌మెంట్లలో వినియోగ కొలత, స్థానిక సంస్థల్లో వార్షిక నీటి సంరక్షణ లక్ష్యాలను ప్రవేశపెట్టాలి. ప్రతి చుక్కను పొదుపు చేయడం నుంచి పరిశ్రమలో ప్రతి చుక్కను తిరిగి వినియోగించడం వరకు 'తీసుకోవడం--వాడటం--వదిలేయడం' అనే విధానానికి బదులుగా 'తీసుకోవడం--వాడటం--శుద్ధి చేయడం--తిరిగి వినియోగించడం--రీఛార్జి చేయడం' అనే చక్రాకార విధానాన్ని అవలంబించాలి.

నీటి సంక్షోభానికి ఒక్క అద్భుత పరిష్కారం లేదు. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, భూగర్భజల రీఛార్జి, సమర్థ వ్యవసాయం, మురుగునీటి పునర్వినియోగం, లీకేజీల నియంత్రణ, నీటి నాణ్యత పరిరక్షణ, శాస్త్రీయ డేటా, స్థానిక ప్రజల భాగస్వామ్యం---ఇవన్నీ కలిసినప్పుడే శాశ్వత ఫలితం సాధ్యమవుతుంది. నీటిని ఆదా చేయడం పర్యావరణ బాధ్యత మాత్రమే కాదు; ఆహారం, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి, జీవన భద్రతను కాపాడే జాతీయ బాధ్యత. నేడు సంరక్షించే ప్రతి చుక్క రేపటి తరానికి భద్రతగా మారుతుంది.

# జాతీయ ఝండా జాతికి నేర్పిన ధర్మ చక్ర పాఠం

**స్వాతంత్ర్య దినోత్సవం అంటే ఝుశీడా ఎదురు వేయడం ఒకటే కాదు వీధి లేకుండా స్వేచ్ఛగా స్వయంకృషితో ఎవరికైనా ఆధారపడకుండా ఉన్న ఒక స్థితి.నిర్భయంతో ముందుకు సాగిపోయి ఒకరి పైన ఆధారము లేని జీవితాన్ని అనుభవించడం. నూతనంగా ఆలోచన చేసి జగతిలో ఉన్న లోపలను లోటుపాట్లను చక్కదిద్దుకోవడమే నిజమైన స్వాతంత్ర దినోత్సవము.**




1921 మార్చి నెలలో  మువ్వన్నెల రెపరెపలాడే నమూనా ఝుశీడాను పింగళి వెంకయ్య గారు రూపొందించి గాంధీజీ గారికి అందించిన రోజు మొదలైంది మన ఝుశీడా మనకు ఏమి నేర్పిస్తుంది అనే ఆలోచన. మన జెండా రూపకర్త పింగళి వెంకయ్య గారిని బహుముఖ ప్రజ్ఞాశాలి. "జపాన్ వెంకయ్య", "పత్తి వెంకయ్య", "వజ్రపు వెంకయ్య" అని కూడా పిలిచేవారు. ఈయన రూపకల్పన చేసి ఇచ్చిన తర్వాత జాతిపిత గాంధీజీ గారు సూచనలు చేసి ఝుశీడాలో కొన్ని రకాలైన మార్పులు చేశారు. శాంతికి ప్రతీకగా తెలుపు రంగును జోడించారు.అలాగే రాట్నాన్ని కూడా జోడించారు కాలక్రమేణా మార్పు చెంది నేడు మనం చూస్తున్న త్రివర్ణ పతాకానికి నాందిఅయ్యింది.

1. కాషాయం రంగు నుండి మనం ఏమి నేర్చుకోవాలి: భారత దేశ మువ్వన్నెల మూడు రంగుల ఝుశీడా లో మొదటి రంగు కాషాయం ఇది ధైర్యాన్ని, శక్తిని,త్యాగాన్ని సూచిస్తుంది. జీవితంలో దేనినైనా మనం ధైర్యంతో ఎదుర్కోవాలి శక్తిని ఎప్పుడూ కోల్పోకూడదు శక్తిని ఎప్పుడూ కోల్పోకూడదు. త్యాగం అనేది అవసరమైతే చేయాలి యువత తెలుసుకొని ధైర్యాన్ని వీడకుండా చిన్న చిన్న విషయాలకు మనస్థాపన చెంది ఆత్మహత్యలకు పాల్పడకుండా శక్తితో ముందుకు సాగడమే త్రివర్ణ పతాకం లో కాషాయం మనకు నేర్పించే ఒక అంశం

2. తెలుపు రంగు దేనికి ప్రతీక: మన జాతీయ జెండాలో ఉన్న తెలుపు రంగు జాతికి సత్యం,శాంతి, స్వచ్ఛత అనే అంశాలను నేర్పిస్తున్నది నైతికంగా మంచిగా నిజాయితీగా ఉండాలి అలాగే సత్యమార్గంలో నడవాలి అప్పుడే శాంతి లభిస్తుంది అని తెలుపుతున్నది. నిజాయితీతో సన్మార్గంలో మార్గంలో వెళితే విజయాలన్నీ సొంతం అవుతాయి.

3. ఆకుపచ్చ జాతికి ఇచ్చే సూచన: అతి పవిత్రమైన జాతీయ ఝుశీడాలో చివరి రంగు ఆకుపచ్చ దేశం యొక్క వృద్ధి సమృద్ధిని సస్యశ్యామలమును  పంట పొలాల నేల ఉన్న చక్కటి స్వచ్ఛత నిర్మలతను  ను జాతికి చెప్తున్నది.

అశోక చక్రమే మన 24 గంటల కాల నిర్మాణ చక్రము :- మన భారతీయ జాతీయ ఝుశీడాపై ఉన్న అశోక చక్రంలో సరిగ్గా 24 చూవ్వలు ఉంటాయి.దీనిని ధర్మచక్రం అని పిలుస్తారు 24 చూవ్వలు 24 గంటలను సూచిస్తాయి.మనిషి పాటించవలసిన విలువలను ధర్మాలను 24 చువ్వలు 24 గుణాల ద్వారా సూచిస్తున్నాయి.24 గంటల సమయాన్ని వృధా చేసుకోకుండా నడుచుకోవాలి అని సూచన చేస్తున్నాయి.

1. ధైర్యం 2. సహనం 3. ప్రేమ4. శాంతి 5.కరుణ 6.మంచి 7.విశ్వాసం 8.హుందాతనం 9.సంయమనం 10. నిస్వార్థం 11. త్యాగ నిరతి12. నిజాయితీ 13. ఖచ్చితం 14. న్యాయం 15. దయ 16. ఆహ్లాదం 17. ఆర్ద్రత18. సమభావం 19. సత్యం 20. కర్తవ్య నిర్వహణ 21.గౌరవం 22. జ్ఞానం23. ఆధ్యాత్మికత 24.నిరంతర చలనం

ఇటువంటి విధంగా చక్కటి అర్థంతో భావంతో మన జాతీయ త్రివర్ణ పతాకం రూపొందించిన విషయాన్ని అందరూ గమనించి ఈ దశలో ఈ మార్గంలో అడుగులు వేస్తూ అంచెలంచెలుగా మన జాతి ఇంకా ఎంతో భిన్నత్వంలో ఏకత్వంగా నూతన ఒరవడిని సృష్టిస్తూ ముందుకు సాగాలని ఆశిస్తూ..

**అందరికీ 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తో....**

**ఏ బాల సౌజన్యకుమారి**

**తెలుగు ఆచార్యులు, ఆధ్యాత్మికవేత్త,ప్రవచనకర్త**

**నంది అవార్డు గ్రహీత, మహిళా కీర్తి రత్న అవార్డు**

**కళాతపస్వి అవార్డు, జాతీయ పురస్కార గ్రహీత,**

**అనకాపల్లి**

# బాక్సింగ్ క్రీడాకారులకు టీ- షర్టులు పంపిణి చేసిన నీలం రాజు





**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 34 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు నీలం రాజు లక్కీ బ్యాకింగ్ క్లబ్ బాక్సింగ్ క్రీడాకారులకు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలతో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ స్పూర్తితో స్పోర్ట్స్ టీ - షర్టులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సి. ఐ. బి. అప్పల నాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా నీలం రాజు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా అనేది ఎంత ముఖ్యమో అలానే వ్యాయామం మరియు క్రిడలు కూడా అంతే ముఖ్యం అన్నారు. క్రీడాకారులకు మనం అందరం కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలానే విద్యార్థులు అందరూ కూడా ఏదో ఒక క్రిడలో పాల్గొని దేశానికి మరింత ఖ్యాతిని తీసుకు రావాలని కోరారు. సి. ఐ. అప్పల నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో ముఖ్యం అని వ్యాయామం చేస్తే అనారోగ్యానికి దూరం గా ఉంటారు అని అన్నారు. విద్యార్థులు అందరూ కూడా మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని అలానే సోషల్ మీడియా ఆన్లైన్ గేమ్స్ కి దూరం గా ఉండి క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమానికి 34వ వార్డు జనసేన ఇంచార్జి నారా నాగేశ్వరరావు సీనియర్ నాయకులు, వీర మహిళలు,క్రీడాకారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. కొణతాల

అనకాపల్లి జయ జయహే

విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ ఆరోగ్యం నైతిక విలువలు తో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత ఆరోగ్యం ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు అనకాపల్లి మండలం రేబాక గ్రామంలో గల ప్రభుత్వ పాలిటెక్ని కళాశాలలో శుక్రవారం నిర్వహించిన 2047 వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ విజయకృష్ణన్ జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ పాల్గొన్నారు ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ కళాశాల లోని 10 ఎకరాల ప్రాంగణాన్ని గార్డెనింగ్ ప్రకృతి వ్యవసాయం క్రీడలు యోగ కార్యక్రమాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రేబాక గ్రామాని కళాశాల దత్తత తీసుకొని విద్య పారిశుధ్యం ఆరోగ్యం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని వారు కోరారు విద్యార్థులు మార్పు తెచ్చుకోవాలని నాకు సాధ్యం కాదు నేను చేయలేను అనే ఆలోచనను విడిచిపెట్టి నేను చేయగలను సాధించగలను అనే ఆత్మ విశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను విద్యార్థులు చేరుకోవాలని ఆయన సూచించారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 100% అడ్మిషన్లు 100% ప్లేస్మెంట్లు దిశగా ముందుకు సాగడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు ప్రిన్సిపాల్ అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులను అభినందించి ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే రామకృష్ణ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అక్కడ వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు స్థానిక ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



### వడ్డాదిలో ఘనంగా

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**200 మీటర్లు జాతీయ జెండాతో ర్యాలీ**

**బుచ్చియ్యపేట,జయ జయహే**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా అభియాన్లో భాగంగా శుక్రవారం వడ్డాదిలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. స్టేట్ హౌసింగ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు,జనసేన ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు, బీజేపీ మీడియా ప్యానలిస్టు ఈర్లె శ్రీరామమూర్తి, తదితరులు 200 మీటర్ల జాతీయ జెండా పట్టుకుని విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆర్చ్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. దేశభక్తి,జాతీయ సమైక్యత స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం అన్నారు. మండల బిజెపి కార్యదర్శి దొండా నానాజీ,స్థానిక పిఏసీఎస్ చైర్మన్ దొండా నరేష్,మాజీ ఎంపిపి దాడి గోవింద,మాజీ వైస్ ఎంపిపి సూరిబాబు, బిజెపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సయ్యపురెడ్డి మణికంఠ,పోలేపల్లి మాజీ సర్పంచి సీత వెంకటరమణ,పలువురు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దళితులపై దాడులు నశించాలి

**శ్రీకాళహస్తి, ఆగస్టు 14,జయ జయహే.**

దళితులపై దాడులు నశించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి అన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రామ్ లీలా మైదానం వద్ద జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న ప్రాంతాని ఎన్ డి ఏ ప్రభుత్వ పెద్దల ఆదేశాల తో గంగా జలంతో శుద్ధి చేయడం పై అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ గవిగ్రహం వద్ద వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేశారు.

దళితులు వెనుకబడిన వర్గాల వారు అభివృధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నియోజకవర్గ అధ్యక్షులు ఫక్రుదీన్,నాగరాజు, మహేష్, దిలీప్,వెంకటరత్నం, మాస్,చరణ్,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరిక

**అనకాపల్లి జయ జయహే**



ఆన్లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ మోషగాల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పలు కీలక సూచనలు మరియు హెచ్చరికలు ప్రజలకు జారీ చేశారు ఇటీవల కాలంలో క్వాంటు వెస్ట్ స్టాక్ ఎక్సైజ్ దానికి సంబంధించిన వెబ్సైట్ నజ ఒవంజూ.ఎశిఎ, +శ్రీశీఝ్శ్రీ ×అజవర్ఎవత్ +తీశీబజూ మరియుదీశీఅఎష్ఞ్ఞ్ అనే ప్రైవేట్ మెసేజింగ్ యాప్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడి మోసాలు జరుగుతున్నట్లు పోలీస్ యంత్రాంగం గుర్తించింది. సైబర్ నేరగాళ్లు మోసపూరిత విధానం ఆశ చూపి మరియు క్రిప్టో ట్రేడింగ్ పేరుతో తక్కువ సమయంలో అత్యధిక గ్యారెంటీ రోజువారి లాభాలు ఇస్తామని నమ్మ బలుకుతారు రహస్య కమ్యూనికేషన్ వాట్సాప్ టెలిగ్రామ్ వంటి సాధారణ యాప్లకు భిన్నంగా అనుమానం రాకుండా ఉండేందుకు బాధితులను బోన్ చాట్ అనే ప్రత్యేక మెసేజింగ్ యాప్ ద్వారా వారు సంప్రదిస్తారు స్థానిక సమావేశాలు నెట్వర్క్ స్థానికంగా సెమినార్లు రిక్రూట్మెంట్ మీటింగ్లు ఏర్పాటు చేసి రెఫరల్ బోనస్ లు ఆశ చూపిస్తూ స్నేహితులు బంధువులు ద్వారా నెట్వర్కు విస్తరిస్తారు నకిలీ ప్రొఫైల్స్ అండ్ విత్ డ్రా బ్లాంకింగ్ డిపాజిట్ చేసిన డబ్బుకు ప్రతిరోజు బాగా లాభాలు వస్తున్నట్లు నకిలీ యాప్ లలో చూపిస్తారు తేరా ఆ డబ్బు విత్డ్రా చేసుకోవాలని చూస్తే అదనంగా టాక్స్ లేదా ప్రాసెసింగ్ ఫీజు కట్టాలని వేధిస్తారు లేదా ఖాతాను బ్లాక్ చేస్తారు దీనితో మానసికంగా డిపాజిటర్లు బాధపడవల సి వస్తుంది ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే అనాధికారిక గుర్తింపు లేని ఆన్లైన్ ట్రేడింగ్ యాప్ లో లేదా వెబ్సైట్లో రూపాయి కూడా పెట్టుబడి పెట్టవద్దని పోలీసు యంత్రాంగం హెచ్చరిస్తున్నది తమ పరిధిలోని ప్రజా ప్రతినిధులు వాట్సాప్ గ్రూపులు స్థానిక సమావేశాల ద్వారా నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పోలీస్ యంత్రాంగం పేర్కొంటున్నది



### నిడదవోలులో ఘనంగా

## 400 అడుగుల తిరంగ ర్యాలీ

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

80వ స్వాతంత్ర్య దినోత్సవం, 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిడదవోలులో 400 అడుగుల భారీ త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ మోడరన్ రూఫ్ జూనియర్ కాలేజ్ నుంచి ఐ లవ్ నిడదవోలు (గణపతి సెంటర్) వరకు సాగిన తిరంగ యాత్రలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ జెండా మన ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తి, జాతీయవాద భావాలను పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ర్యాలీలో 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలతో మంత్రి విద్యార్థులు, యువతలో ఉత్సాహం నింపారు.



### ఘనంగా నిర్వహించిన

## అఖండ భారత సంకల్ప దినోత్సవ వేడుకలు

**అనకాపల్లి జయ జయహే**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అనకాపల్లి సాయి కులవంత కాలేజీలో అఖండ భారత్ సంకల్ప దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా వక్తలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు కాళహస్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ ప్రాచీన వైభవం విశిష్టమైన చరిత్ర సనాతన సాంస్కృతి భారత భూభాగం యొక్క చారిత్రాక ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు ఒకప్పుడు విస్తృతమైన సాంస్కృతిక భౌగోళిక ఏకత్వంతో ఉన్నప్పటికీ కార్యక్రమంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులు విదేశీ పాలన మరియు దేశ విభజన కారణంగా భూభాగం విడిపోయిన పరిస్థితులను విద్యార్థులకు ఆయన వివరించారు విభజన తో విడిపోయిన భారత భూభాగం తిరిగి సంస్కృతిక జాతీయ ఐక్యతతో ఏకమవ్వాలన్నదే అఖండ భారత్ సంకల్పం అని ఆయన తెలియజేశారు అఖండ భారత్ అనేది కేవలం భూభాగాల కలయిక మాత్రమే కాదని భారతీయ సంస్కృత సాంప్రదాయాలకు విలువలు చారిత్రక వారసత్వం మరియు సమాజ ఐక్యతను కాపాడే మహా సంకల్పమని ఆయన వివరించారు జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి డి నాయుడు మాట్లాడుతూ భారతదేశం తన జ్ఞానం విజ్ఞానం సంస్కృతి ధర్మం మరియు మానవతా విలువలతో ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించే తిరిగి విశ్వ గురువుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విద్యార్థులు భారత దేశ చరిత్రను తెలుసుకొని దేశం పట్ల గౌరవం సమాజం పట్ల బాధ్యత సాంస్కృతి పట్ల నిబ్బ కలిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పేలా హేమ జగదీష్ నాయుడు జిల్లా కోశాధికారి గోకవరపు రమేష్ నగర అధ్యక్షులు నుదురుపాటి తాతాజీ జిల్లా సేవా ప్రముక్ నందన శర్మ నగర ఉపాధ్యక్షులు డాక్టర్ దక్షిణామూర్తి విహెచ్పి కార్యకర్త కొనతాల ఉమా సాయి కులవంత్ కాలేజ్ కరస్పాండెంట్ ముమ్ముడిశెట్టి కామరాజు తదితరులు పాల్గొన్నారు



## శ్రావణమాసం కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక గవరపాలెం వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయంలో శుక్రవారం శ్రావణ మాసం మొదటి వారం సందర్భంగా మహిళలకు ఉచితంగా కుంకుమ పూజా కార్యక్రమం కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు దేవాలయ పాలకవర్గ సభ్యులు ఆలయ చైర్మన్ పి నాగ శ్రీను (గొల్ల బాబు ) పెద్ద ఎత్తున మహిళలకు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనే ఏర్పాటు చేయడం జరిగింది ఈ పూజలో అధిక సంఖ్యలో లో మహిళలు పాల్గొనడం జరిగింది పాల్గొన్న మహిళలకు దేవాలయ సిబ్బంది పూజా సామాగ్రి అన్ని ఉచితంగా మహిళలకు అందించడం జరిగింది దేవాలయ పండితులు కుంకుమ పూజ మహిళలచే నిర్వహింప చేసి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వై శ్రీధర్ జిల్లా సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణి ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ మారిశెట్టి శంకర్రావు కాండ్రేగుల రాజారావు మజ్జి జానకి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### తప్పు చేసే వారు

## ఎవరైనా ఉపేక్షించం

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**

**శ్రీకాళహస్తి, ఆగస్టు 14,జయ జయహే.**



తప్పు చేసే వారు ఎవరైనా ఏ పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణంలో వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ పై జరిగిన ఘటనపై శ్రీకాళహస్య ఎమ్మెల్యే స్పందించారు. శ్రీకాళహస్తిలో ఇద్దరు యువకులు మద్యం మత్తులో శ్రీకాళహస్తి వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ పై దౌర్జన్యం చేయడం క్షమించరాని చర్యని ఇలాంటి యువకులను ఉపేక్షించమని అతను గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అనుచరుడని, ఈ ఘటన జరిగిన తర్వాత అతను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా చిత్రీకరించేందుకు వైకాపా నాయకులు పన్నాగం పన్నారని ,అయితే తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన ఏ పార్టీకి చెందిన కార్యకర్త అయిన, ఇలాంటి సంఘటనకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు తన పార్టీకి చెందిన వ్యక్తిని అయినా తాను ఇలాంటి పనిష్మెంట్ ఇచ్చేందుకు వెనుకాడనన్నారు. ఇకపై కూటమి నాయకులు కూడా అప్రమత్తంగా ఉండి ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలిగించే లాంటి చర్యలు చేయకూడదని ,కూటమి ప్రభుత్వంలోని నాయకులను హెచ్చరించారు. ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తే ప్రజలు వైకాపా పార్టీ నాయకులకు మరిచిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన వైకాపా నాయకులకు హితబోధన చేశారు.

# డిప్యూటీ సిఎం పర్యటనకు కట్టుదిట్టమైన బందోబస్తు





**రాజమహేంద్రవరం: జయ జయహే: ఆగస్టు 14**

డిప్యూటీ సీఎం కె. పవన్ కళ్యాణ్ ఆగస్టు 15న మధ్యాహ్నం కాకినాడ నుంచిధవళేశ్వరంలోని ఓల్డ్ ఫారెస్ట్ సామిల్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ప్రారంభోత్సవానికి హాజరుకానున్న నేపథ్యంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ డిఎస్పీ ఎ. శివప్రియ ఆధ్వర్యంలో ధవళేశ్వరం సిఐ టి. గణేష్ బందోబస్తు విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించి భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సౌకర్యం, విఐపి భద్రత, శాఖల మధ్య సమన్వయంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎ. శివప్రియ మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పర్యటనను విజయవంతం చేయడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. విధుల్లో అప్రమత్తత, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. ధవళేశ్వరం సిఐ టి. గణేష్, పోలీసు అధికారులు, బందోబస్తు సిబ్బంది, ప్రత్యేక పోలీసు బృందాలు. పాల్గొన్నారు



## శ్రావణ శుక్రవారం సాయంత్రం అమ్మవారి విశేష పూజలు

### భక్తులతో కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం

**రాజమహేంద్రవరం: జయ జయహే : ఆగస్టు 14:**

ధవళేశ్వరం మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా ధవళేశ్వరం శ్రీలక్ష్మీ పద్మావతి, గోదా ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన అమ్మవారి విశేష పూజలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. సాయంత్రం నుంచే ఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, కుటుంబ సభ్యులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణలు, మంగళహారతులు, భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దేవస్థానం ఆధ్వర్యంలో పూజలో పాల్గొన్న ప్రతి భక్తికి అమ్మవారి రూపు (డాలర్)తో పాటు నైవేద్య ప్రసాదం అందజేశారు. ప్రత్యేక పూజకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించి కుటుంబ సౌఖ్యం, ఐశ్వర్యం, సంతానాభివృద్ధి, సర్వమంగళాలు కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, భక్తుల రద్దీకి అనుగుణంగా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రసాద పంపిణీ, క్యూలైన్ల నిర్వహణ, తాగునీటి సదుపాయం వంటి సేవలను సక్రమంగా నిర్వహించి భక్తుల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు అనంత సత్యవల్లభాచార్యులు, శ్రీనివాస్ భరద్వాజ్ వేదోక్తంగానిర్వహించారు. ఆలయ ఈవో నాగ సురేష్, ఆలయ చైర్మన్ నీలి కోటేశ్వరరావు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. శ్రావణ శుక్రవారం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల సర్వ శుభాలు, ఐశ్వర్యం, అష్టలక్ష్ముల అనుగ్రహం లభిస్తుందని అర్చకులు తెలిపారు. ఈ విశేష పూజా కార్యక్రమం ధవళేశ్వరం ప్రాంతంలో భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



## డి.చింతలవీధిలో మొక్కల పంపిణి

**హుకుంపేట: ఆగస్టు 14. జయ జయహే.**

మండలంలోని హుకుంపేట పంచాయతీ పరిధిలోని డి. చింతలవీధి గ్రామంలో మొక్కల పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట పంచాయతీ మాజీ సర్పంచ్ సమిడ పూర్ణిమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొత్తం 40 ఎకరాలకు 27,200 మొక్కలు పంపిణి చేశారు. అంటే ఎకరానికి 680 మొక్కలు చొప్పున రైతులకు అందించారు. రైతులకు అందించిన మొక్కల్లో సీతాఫలం, వెదురు, సిల్వర్ రకాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సుదీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రామయ్య, వైస్సార్సీపీ పంచాయతీ అధ్యక్షులు నాగేష్ తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ సర్పంచ్ సమిడ పూర్ణిమ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## 20 ఏళ్ల తర్వాత వడ్డాది వెంకన్న ఆలయానికి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు

**బుచ్చియ్యపేట జయ జయహే**

బుచ్చియ్యపేట,ప్రసిద్ధి చెందిన వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రభుత్వం ట్రస్ట్ బోర్డు నియమించిందని ఈఓ శర్మ తెలిపారు. ఈ మేరకు ఎండోమెంట్ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. వంశపారంపర్య ధర్మకర్తగా దొండ కన్నబాబును కొనసాగిస్తూ రెండేళ్ల పదవీ కాలానికి నూతనంగా మరో ఆరుగురిని ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించారు. సభ్యులుగా ఎస్వి సత్యనారాయణమూర్తి, ఎస్. లక్ష్మీనారాయణ, పి. రాధ, ఎస్. మహాలక్ష్మి, ఎస్. అప్పలనరస, కే. లక్ష్మి నియమితులయ్యారు. సుమారు 20 ఏళ్ల తర్వాత ఆలయానికి ప్రభుత్వం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నియమించింది. ఇప్పటివరకు వంశంపారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు ఆధ్వర్యంలోనే ఆలయం నిర్వహణ కొనసాగింది. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆలయానికి ట్రస్ట్ బోర్డు నియమించింది. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో బీసీ, బ్రాహ్మణ కోటా సభ్యులను మరో ఇద్దరిని నియమించాల్సి ఉంది. తమకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజుకి నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

**అనకాపల్లి జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చొరవతో పేదల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ద్వారా విశేష సహాయము అందుతుందని అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర్శెట్టి రామ్కి పేర్కొన్నారు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారి ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన మామిడిపాలెం గ్రామానికి చెందిన కుటుంబానికి 53,703 రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరిశెట్టి రామ్కి ఆ గ్రామ కుటుంబ సభ్యులకు అందజేశారు ఖరీదైన వైద్యం చికిత్సలు చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ఆయన పేర్కొన్నారు ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు నోచుకోలేని కుటుంబాలకు ఈ పథకం ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు గత 25 నెలల కాలంలో వందమంది లబ్ధి పొందారు ఈ కార్యక్రమంలో లబ్ధి పొంది చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ కు స్థానిక ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణకు రాంకీ కి, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎల్ నినో ప్రభావం

### మురుగు మీరే వారికి సాగునీరు

### వరిపంట సాగుకు రైతుల పాట్లు

**చోడవరం, ఆగస్టు 14, జయ జయహే**





తీవ్రంగా ఎండలు మండిపోవడంతో రైతులు వేసిన వరిఆకులు ఎండి పోతున్నాయి. దీంతో గత్యంతరం లేక చోడవరం పట్టణవీధుల్లో నుంచి వచ్చే మురుగు నీటిని శివాలయం వీధి రైతాంగం వరి సాగుకి ఉపయోగిస్తున్నారు. యంత్రాలను ఉపయోగించి మురుగు కాలువ నీటిని పొలాల్లోకి తరలిస్తున్నారుపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు సొంత డబ్బులతో ఖర్చుచేసి జెసిబితో మురుకు కాలువ పూడికతీత రైతులు చేపట్టారు. ఒకప్పుడు ఆ పంటకాలవ ద్వారా రైవాడ జలాశయం నుంచి చోడవడానికి సాగునీరు విడుదల చేసేవారని,ఇప్పుడు కాలక్రమంలో అధికాస్త మురుకునీరు కాలువగా మారిపోయిందన్నారు. పాలకులు, అధికారులు పూర్తిగా రైతులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని,ఇప్పుడు రైతులు సాగునీరు కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 మంది రైతులు ఒక అడుగు ముందుకేసి మురుకు కాలువలు ద్వారా వచ్చే నీరుని 50 వేలు ఖర్చు చేసి జెసిబితో కాలువ పనులు చేపట్టారు. చోడవరం పట్టణ వీధుల్లో నుంచి వచ్చిన మురుగు నీరు వరి సాగు కోసం సొంత నిధులతో జెసిబితో కాలవలు పూడిక తీసి మురుకునీరు వరి పొలాలకు మళ్లిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ఈ కాలువ పనులు పూర్తి చేసి పంట సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.



## భక్తులకు , సకల సౌకర్యాలు కల్పించడమే కూటమి లక్ష్యం

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

శ్రీకాళహస్తి, ఆగస్టు 14,జయ జయహే. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం, సకల సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో నిర్మాణం పూర్తి చేసుకున్న పలు కీలక అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గేట్ ఒకటి వద్ద శ్రీ, కాళ, హస్తి, భక్త కన్నప్పల దివ్య చరిత్రను ప్రతిబింబించే వర్ణచిత్రాలతో పాటు ఆహ్లాదకరమైన వాటర్‌ఫాల్స్‌ను భక్తుల కోసం అందుబాటులోకి తెచ్చారు. నిత్యం జరిగే రాహు-కేతు సర్పదోష నివారణ పూజా సామగ్రిని పకడ్బందీగా సిద్ధం చేయడానికి ప్రత్యేక ప్యాకింగ్ విభాగాన్ని, గేట్ నెం-3 బ్రిడ్జి మెయిన్ ఎంట్రన్స్ వద్ద స్వామి-అమ్మవార్ల ప్రతిరూపాలతో తీర్చిదిద్దిన నూతన ప్రవేశ ప్రాంగణాన్ని ఆవిష్కరించారు. స్వామివారి సేవలో భాగస్వాములయ్యే భక్తులు, దాతల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన 'డోనర్ సెల్' గదిని ప్రారంభించారు. నాడుతన తండ్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హెలికాప్టర్ ద్వారా కొండపై విత్తనాలు చల్లి పచ్చదనానికి నాంది పలకగా, నేడు ఆధునిక డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి కొండ చుట్టూ దాదాపు మూడు లక్షల విత్తన బంతులను వెదజల్లే సరికొత్త పర్యావరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ , పాలకమండలి సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాస్టర్స్ వికాస్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

బుచ్చినాయుడు కండ్రిగ ఆగస్టు14 (జయ జయహే): స్థానిక మాస్టర్స్ వికాస్ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై హరిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్, ఎం ఈ ఓ ముని సుబ్రహ్మణ్యం, కళాశాల కరెస్పాండంట్ ఉగుమూడి మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. సోషల్ మీడియా వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ, చట్టాలు మరియు నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నూతన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## మెగా డీఎస్సీతో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14, జయ జయహే**

.మెగా డీఎస్సీ తో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన 36 మంది అభ్యర్థులతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆత్మీయ సమావేశం అయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి, జ్ఞానప్రసూనాంబ అమ్మవారి దివ్య ప్రసాదాలు అభ్యర్థులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న పాఠశాలల్లో ఉన్న సమస్యలు, మౌలిక వసతుల అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగావిద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వంద మీటర్ల జెండాతో తిరంగా ర్యాలీ

**చోడవరం ఆగస్టు 14 జయ జయహే**



స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం చోడవరం చలపతి స్కూల్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ 100 మీటర్ల జాతీయ జెండా పతాకంతో ర్యాలీ నిర్వహించారు. చోడవరం చోడవరం శివాలయం ఆర్చ్ వద్ద ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో చోడవరం సిఐ అప్పలనాయుడు, ఎస్సై నాగ కార్తీక్, పలురు నాయకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని , జై భారత్, వందేమాతరం అంటూ దేశభక్తి నినాదాలు చేసి వివిధ రకాల నృత్యాలు ప్రదర్శించారు

# నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

## నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్






**జయ జయహే**

నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ )ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ూఅఃం) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన ప్రక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷–లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.



## విద్యార్థులకు ఆటల పోటీలు

**మాడుగుల ఆగస్టు 14 జయ జయహే**

మానస గ్రామీణ అభివృద్ధి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జంపిన ప్రాథమిక పాఠశాలలో స్వతంత్ర దినోత్సవశీ సందర్భంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు మానస మహాలక్ష్మి సొసైటీ మేనేజర్ కిలపర్తి విజయ ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లల్లో ఉన్న కళా నైపుణ్యాత్మును వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ఈ ఆటల పోటీలు నిర్వహణ కార్యక్రమం మానస సంస్థ చేపట్టిందని ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థులకు తల్లిదండ్రులకు పాఠశాలపై మక్కువ పెరిగే అవకాశం ఉందని విజయ అన్నారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆగస్టు 15 రోజున బహుమతులు అందజేయబడిన తెలిపారు

## చోడవరంలో గణపతి ఉత్సవాలకు శ్రీకారం

**చోడవరం ఆగస్టు 14 జయ జయహే**



రాష్ట్రంలో రెండో స్వయంభు దేవాలయంగా ప్రసిద్ధి చెందిన స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో శుక్రవారం వినాయక చవితి సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎం ఎస్ రాజు గ చేతులు మీదుగా ఉదయం 10-29 నిముషాలు కు ఉత్సవ రాట వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి వెంకట్రావు కొడమంచిలి చలపతిరావు ప్రత్యేక పూజలు జరపగా ఆలయ చైర్మన్ మంగా శ్రీనివాసరావు , ధర్మకర్తలు, కార్యనిర్వహణాధికారిని కేబి ఆశా కిరణ్మయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు కార్యకర్తలు అన్ని ఆలయాల చైర్మన్ లు భక్తులు దాతలు సేవకులు తదితరులు కూడా పాల్గొన్నారు.




## ఎంవీపీ సత్యసాయి విద్యా విహార్‌లో "స్పిరిట్ ఆఫ్ ఇండిపెండెన్స్

### నేడు రేపు అద్భుత ప్రదర్శన-సాంస్కృతిక కార్యక్రమాలు

**విశాఖపట్నం, ఆగష్టు 14, జయ జయహే :**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్ ఏపీ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశాఖ శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో విద్యతో పాటు ఇతర కార్యక్రమాల్లో, అలాగే విలువలతో కూడిన సమగ్ర విద్యను అందించడంలో విశిష్టతను కొనసాగిస్తోంది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత వర్ష జన్మదినోత్సవ వేడుకలు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీ సత్యసాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ స్కూల్స్, ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా, "స్పిరిట్ ఆఫ్ ఇండిపెండెన్స్ - స్వాతంత్ర్య స్ఫూర్తి" అనే ఇతివృత్తంతో ఆగష్టు 15, 16 తేదీల్లో పాఠశాల ప్రాంగణంలో ద్విదిన ప్రదర్శన--సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆగష్టు 15న జరిగే ప్రారంభ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ హాజరుకానున్నారు. 16 ఆగష్టు న జరిగే ముగింపు కార్యక్రమానికి ఏపీ మెడ్‌టెక్ జోన్ ఎండీ, వ్యవస్థాపక సీఈఓ జితేంద్ర శర్మ హాజరుకానున్నారు. శ్రీ సత్యసాయి నేషనల్ కౌన్సిల్ ఫర్ స్కూల్స్, ఇండియా కన్వీనర్ త్రిభువన్ సచ్‌దేవ రెండు రోజుల కార్యక్రమాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. ఎగ్జిబిషన్‌ను శనివారం మధ్యాహ్నం 12:30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు, అలాగే ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు చిన్నారులు ఎంతో శ్రద్ధతో రూపొందించిన అద్భుతమైన ఎగ్జిబిషన్‌ను సందర్శించవచ్చు.




## రూ.1కే బిఎస్ఎన్ఎల్ సిమ్.. 412 రోజుల ప్లాన్

**రాజమహేంద్రవరం, ఆగష్టు 14:(జయ జయహే)**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించినట్లు ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు తెలిపారు. ఈ నెల 12 నుంచి ప్రారంభమైన ఈ ఆఫర్లు సెప్టెంబర్ 12 వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఫ్రీడమ్ ఆఫర్‌లో కేవలం రూ.1కే బీఎస్ఎన్ఎల్ సిమ్ లభించనుండగా, 24 రోజుల వాలిడిటీతో రోజుకు 1 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత కాల్స్ అందిస్తారు. అలాగే రూ.2399 రీఛార్జ్ ప్లాన్‌కు 365 రోజుల స్థానంలో 412 రోజుల వాలిడిటీ (అదనంగా 47 రోజులు) కల్పించారు.బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు టాంగో యాప్ ద్వారా లైవ్ టీవీ ఛానళ్లు, వెబ్ సిరీస్‌లు, మ్యూజిక్, ఇతర కంటెంట్ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. రూ.499 ఫైబర్ ప్లాన్‌పై రూ.100 తగ్గింపు, ఉచిత మోడెమ్, ఉచిత ఇన్‌స్టాలేషన్‌ను అక్టోబర్ 30 వరకు అందిస్తున్నట్లు చెప్పారు. భారత్ ఫైబర్ సూపర్ ప్లస్ ఓటీటీ ప్లాన్ ఆరు నెలలకు రూ.1199 స్థానంలో రూ.1111కు సెప్టెంబర్ 30 వరకు లభిస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలో టవర్ల సంఖ్యను 400 నుంచి 828కు పెంచామని, త్వరలో 900 టవర్లకు విస్తరిస్తామని తెలిపారు. 1,665 గ్రామాల్లో 1,500 గ్రామాలకు ఇప్పటికే సేవలు అందుతున్నాయని, మిగిలిన ప్రాంతాలకు కూడా సేవలు విస్తరిస్తామని చెప్పారు. శాటిలైట్ ఫోన్ల సేవలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీజీఎంలు వై. శైలజ, సత్యనారాయణ, ఏజీఎంలు బి. ఉదయ్ కుమార్, వి. శారదా దేవి, భమిడి శ్రీనివాస్, టి. జయశ్రీ, శ్రీధర్, ఎస్‌డీఈ మార్కెటింగ్ నాగార్జున, విజయవర్ధన్, పీఆర్వో వాసు, పిఎస్‌లు శాస్త్రి, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**చోడవరం ఆగస్టు 14 జయ జయ హే**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్స్ నిర్వహణలో మినిస్ట్రీ ఆఫ్ యూత్, కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కిరణ్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. హర్గర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని చోడవరం మెయిన్ రోడ్డు , వెంకటేశ్వర ఆర్చ్ దగ్గర ఇంటింటి జెండా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో పచ్చదనము పరిశుభ్రత లో భాగంగా కళాశాల ప్రాంగణమునందు ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ , ఇతర అధ్యాపకులు, విద్యార్థులు వివిధ మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులు చేత ప్రతిజ్ఞ ఆన్లైన్ లైన్ భారత్ పోర్టల్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ రాజేశ్వరరావు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి, డి మాల్యాద్రి, బి పిచ్చమ్మ, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ మల్లిబాబు, ఎం.వి రామకృష్ణ, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ లక్ష్మి మంగమ్మ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ జ్యోతి శ్రీ వెంకటేష్, శ్రీ నారాయణ, కోమల, హేమ గణేష్, పిడి గణేష్ తదితర అధ్యాపకు బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అరకులో దొన్ను దొర ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**అరకులోయ:ఆగస్టు14. జయ జయహే.**

రేపు ఆగస్టు 15 ను పురస్కరించుకొని అరకు పట్టణ వీధుల్లో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి నాయకులు, ప్రజలు, యువత భారీ ఎత్తున ఈ ర్యాలీకి హాజరయ్యారు. జాతీయ జెండా చేతపట్టి అరకు పట్టణ పురవీధుల్లో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. అరకు పట్టణం జాతీయ జెండా రెపరెపలతో కళకళలాడింది. భారత మాతాకీ జై అంటూ నినాదాలతో మారుమోగింది.



## రాజమహేంద్రవరంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**రాజమహేంద్రవరం: జయ జయహే :ఆగస్టు 14:**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రాజమహేంద్రవరంలో బిజెపి , మహిళా మోర్చా, యువ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. వై జంక్షన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో కళాశాల విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, యువతలో దేశభక్తి, జాతీయ ఐక్యతను పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.ర్యాలీలో గోదావరి జోన్ ఇన్‌చార్జి పిడికిట శ్రీదేవి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు విజయవాణి, తూర్పుగోదావరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య, బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ల పవన్ కుమార్, నర్సిపల్లి హారిక, నీరుకొండ వీరన్న చౌదరి, అడబాల రామకృష్ణ, ఆకుల శ్రీధర్, పన్నాల లక్ష్మి సంతోషి, కొయ్య వెంకటలక్ష్మి, డాక్టర్ అనురాధ, ఉమా, మీనాక్షి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సహనాన్ని బలహీనతగా భావించవద్దు

### ఆపరేషఫన్ సిందూర్ ఇంటర్వ్యూలో అజితో దోభాల్

**జయ జయహే**

భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ డోభాల్ ఈ డాక్యుసిరీస్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ డోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ అని పేర్కొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 32వ సద్గురువుల పాదుక మహోత్సవములు

**అగనంపూడి, ఆగష్టు 14, జయ జయహే :**

పరవాడ మండలం గౌతు లచ్చన్న నగర్ సిటీలో శ్రీ సద్గురు సదుర్గ పాదుకా క్షేత్రంలో శ్రీ షిరిడి సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో 32వ శ్రీ సద్గురువుల పాదుక మహోత్సవములు ఘనంగా ప్రారంభం అయ్యాయి ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు వివి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు శుక్రవారం నుండి ఆదివారం వరకు జరుగుతాయన్నారు. ఉత్సవాల్లో దేశం మొత్తం మీద ఉన్నటువంటి 72 మంది సద్గురువులు ప్రముఖ ఆధ్యాత్మిక పురుషులు ఈ యొక్క పాదుకులు వస్త్రాలు వారి వాడిన వస్తువులు ఇచ్చట ప్రదర్శించబడనని అన్నారు. భక్తులు ఈ మూడు రోజులు ఈ కార్యక్రమంలో పాల్గొని ధన్యులు కావాల్సిందిగా కోరారు. ఎడిసి చైర్మన్ బలి రెడ్డి సత్యనారాయణ, వీవీ పూర్ణచంద్రరావు, శ్రీశైల లక్ష్మి భ్రమరాంబను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1982 నుండి వివి పూర్ణచంద్రరావు శ్రీ శిరిడిసాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు పేదవారికి దుస్తులు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తుంటారని, శ్రీ షిరిడి సాయి సేవకే పరితపించే మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంగుళూరు ఈశ్వరరావు, టిడిపి నాయకులు పూడి సత్యారావు, విశాఖ జిల్లా రోమన్ రైస్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్ సుబ్రమణ్యం, .రమేష్ సన్యాసిరావు, కరణం ధనలక్ష్మి భక్తులు తదితరులు పాల్గొన్నారు





## బీజేపీ యువజన మొర్చా మండల అధ్యక్షుడిగా పసుమర్తి సంతోష్ నియామకం

**చోడవరం ఆగస్టు 14 జయ జయహే**

చోడవరం మండల బిజెపి యువ మోర్చా మండల అధ్యక్షుడిగా పసుమర్తి సంతోష్ నియామకమయ్యారు.ఈయన గతంలో వైసిపి పార్టీ లో క్రియాశీలక సభ్యునిగా ఉంటూ చోడవరం మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ గా పని చేశారు.భారతీయ జనతాపార్టీ సిద్ధాంతాలకు ఆసియాలకు ఆకర్షితుడై ఆ పార్టీలో చేరినట్లు తెలిపారు. అలాగే పార్టీని సంస్థాగతంగా చోడవరం నియోజకవర్గంలో బలోపేతం చేసే చర్యలలో భాగంగా యువతకు జిల్లా నాయకత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా అనకాపల్లి బీజేపీ జిల్లా నాయకులు యువజన ఉపధ్యక్షులు ఈర్లీ మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా పసుమర్తి సంతోష్ మాట్లాడుతూ చోడవరం మండలం లో రానున్న రోజుల్లో భారతీయ జనతాపార్టీ ను బలోపేతం చేయడం లో శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏఆర్జి శర్మ, ఈర్ల శ్రీరామ్ మూర్తి, పివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కాగా పసుమర్తి సంతోష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చౌక్కాకుల

### అనకాపల్లి జిల్లా నుంచి కార్యవర్గంలోకి చోటు

### కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని వెంకటరావు హామీ

**విశాఖపట్నం, ఆగష్టు 14, జయ జయహే :**

సీనియర్ రాజకీయ నాయకుడు చొక్కాకుల వెంకటరావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నాయకత్వంలో బిజెపి పార్టీ బలోపేతం దిశగా జరుగుచున్న రాష్ట్ర కార్యవర్గంలోకి అనకాపల్లి జిల్లా నుండి చొక్కాకుల వెంకటరావుకు చోటు కల్పించారు. అనకాపల్లి బీజేపీ నేతలు పెద్ద ఎత్తున చొక్కాకులను కలసి అభినందనలు తెలిపారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనకాపల్లి నుంచి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచీ ఆయన అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఫోన్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు మరియు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సిఎం రమేష్, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుకి చొక్కాకుల వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి నిరంతరము పని చేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు ద్వారా కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో కి తీసుకువెళ్లి జిల్లాలో బిజేపీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## యువ మోర్చా అధ్యక్షునిగా బాడం మధుసూదన్

### పార్టీ నేతల హర్షం

**అనంతగిరి :ఆగస్టు 14. జయ జయహే,**



భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అనంతగిరి మండల యువ మోర్చా అధ్యక్షునిగా బాడం మధుసూదన్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా ఇన్చార్జి గంగయ్య ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బాడం మధుసూదన్ మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని చెప్పారు. నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. బాడం మధుసూదన్ నియామకం పట్ల బిజెపి కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు శెట్టి రాజు, అనంతగిరి మండల అధ్యక్షుడు సోమరాజు, ప్రధాన కార్యదర్శిలు రామస్వామి, రామకృష్ణ, మండల ఇన్చార్జి డోంబు హర్షం వ్యక్తం చేశారు.మధుసూదన్ నియామకం మండలంలో యువ మోర్చా బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఎం కోడూరులో వారాహి మాత ఆలయ శంకుస్థాపన

**మాడుగుల ఆగస్టు 14 జయ జయహే**

మాడుగుల మండలం ఎంకోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ ప్రాంగణంలో భక్తులు సహకారంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ వారాహి మాత అమ్మవారి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఎలమంచిలి నాయుడు , లోవ లక్ష్మి దంపతులు భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని చైర్మన్ కోరారు.





## అన్నా క్యాంటీన్ వద్ద పండ్ల మొక్కలు పెంపకం

**మాడుగుల ఆగస్టు 14 జయ జయహే**

వికసిత భారత్.. రోజ్గార్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నీటి యజమాన్య సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగుల అన్న క్యాంటీన్ వద్ద వివిధ రకాల మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండ్ల తోటలు పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో కూడా చెట్ల పెంపకం చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, సహకార సంఘ అధ్యక్షుడు కొట్నాల త్రినాధరావు, పుప్పాల రమేష్ , రొబ్బా మహేష్, కూడా వెంకటేశ్వర్లు, మరువడ ఈశ్వరరావు, వడ్డాది వర్మ బాబు, బాలు, రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు



## "కలం" మనసు కలిచివేసింది.

### - "కలంకు" అండగానిలుస్తాము.

### - సామాజిక సేవకులు ఉర్లం.శివతేజ, సుప్రజ రౌత్

**శ్రీకాకుళం. (జయ జయహే )**

కలం మనసు కలిచివేసిందని, ఆ కలానికి అండగానిలుస్తామని, సామాజిక సేవకులు ఉర్లం.శివతేజ పట్నాయక్ అన్నారు. స్థానిక చిన బొందిలీపురం సాయిబాబా కాలనీ వద్ద ఒక అద్దె ఇంట్లో నివాసముంటున్న జర్నలిస్టు శ్రీనివాసరావు, గత రెండు సంవత్సరాలుగా, కాలేయ వ్యాధితో బాధపడుతున్నారని, మది నుండి జాలువారిన అక్షర సిరాకు అవసరమొచ్చిందని, చికిత్స కోసం దాతలు ముందుకు రావాలని కుటుంబం వేడుకోగా, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ స్పందించి తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులను అందించారని శివతేజ తెలిపారు. అనంతరం సుప్రజ రౌత్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు కోసం, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఉర్లం.శివతేజ పట్నాయక్ తెలిపారని, పైల.శ్రీనివాస రావు తీవ్ర కాలేయ వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, ప్రస్తుతం పరిస్థితి విషమించడంతో మంచానికే పరిమితమయ్యారన్నారు. శ్రీనివాసరావును పరిశీలించిన వైద్యులు కాలేయం పూర్తిగా దెబ్బతిందని, తక్షణమే 'కాలేయ మార్పిడి' చేయకపోతే ప్రాణాలకే ప్రమాదమని స్పష్టం చేశారని, భార్య తన కాలేయంలో కొంత భాగాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, చికిత్స నిమిత్తం సుమారు రూ.30 లక్షలు అవసరమవుతాయని వైద్యులు తెలిపారన్నారు. ఈ రోజు మదర్స్ లవ్ ఫౌండేషన్ సభ్యులు నవీన్ కుటుంబ సభ్యులైన, పప్పు.లక్ష్మి నారాయణ, జాన్సీ కుమార్తె చరిష్మ ఖుషి, చిన్నారి మనీషా జన్మదినం సందర్భంగా ఒక ఈ సేవా కార్యక్రమం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం.సునీల్ కుమార్, సేవకులు నవీన్, శ్రీనివాస రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆధునీకరించిన వీఎంఆర్డీఏ వెబ్సైట్

**విశాఖపట్నం, ఆగష్టు 14, జయ జయహే :**




వీఎంఆర్డీఏ డిజిలైజేషన్లో భాగంగా ఆధునీకరించిన కొత్త వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో వీఎంఆర్డీఏ.జీఓబి.ఇన్ పేరిట ఉన్న వెబ్సైట్ను ప్రస్తుతం వీఎంఆర్డీఏ.ఏపీ.జీఓబీ.ఇన్ పేరిట డిజైన్ చేశారు. ఈ ఆధునీకరించిన వెబ్సైట్లో వీఎంఆర్డీఏకు చెందిన సమగ్ర సమాచారాన్ని పొందుపరిచారు. ఆగస్టు 15 నాటికి ఆధునీకరించిన వెబ్సైట్ ఆవిష్కరించాల్సి ఉండగా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేలా సమగ్ర సమాచారంతో ఆధునిక హంగులతో కూడిన వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రజల సౌకర్యార్థం పాత వెబ్సైట్ను క్లిక్ చేసినా కొత్త వెబ్సైట్ ఓపెన్ అవుతుందని వీఎంఆర్డీఏ ఐటీ విభాగం ప్రతినిధులు తెలిపారు. ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా, సులభంగా అన్నివిషయాలను తెలుసుకునేలా, వీఎంఆర్డీఏకు చెందిన అన్ని విభాగాలతో పాటు ప్రకటనలు, వేలం ప్రక్రియ, టెండర్లు ఇలా పూర్తి స్థాయి సమగ్ర సమాచారాన్ని కొత్త వెబ్సైట్లో పొందుపరచటం జరిగింది. నీతి అయోగ్ ప్రతిపాదించిన వీఈఆర్ నివేదికతో పాటు మాస్టర్ ప్లాన్ నివేదిక, లే అవుట్ల స్థలాల క్రయ విక్రయాల వివరాలను కూడా పొందుపరచటం జరిగింది. అదేవిధంగా వీఎంఆర్డీఏ కొత్తగా ప్రవేశపెట్టిన విస్టా యాప్లతో పాటు కొత్తగా రూపొందించిన పలు యాప్ల గురించి కూడా కొత్త వెబ్సైట్లో పొందుపరిచామని తెలిపారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com